క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



పాన్‌గల్: మండలంలోని చిక్కేపల్లికి చెందిన అర్జున్‌గౌడ్, అలివేల, సువర్ణకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం సర్పంచ్ బాలస్వామియాదవ్, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములుయాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జున్‌గౌడ్‌కు రూ.1.40లక్షలు, అలివేలకు రూ.28వేలు, సువర్ణకు రూ.20వేల సీఎం సహాయనిధి చెక్కులు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. సీఎం సహాయనిధితో పేద కుటుంబాలు కూడా కార్పొరేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోగలుగుతునన్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీను, రాము, ఖాదర్, బిచ్చాలు, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.

20 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు



ఖిల్లాఘనపురం: మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు గాను 20 ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని ట్రాన్స్‌కో ఏఈ కొండయ్య తెలిపారు. ఇటీవల మండల వ్యాప్తంగా పర్యటించి ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపించామన్నారు. మండలంలో గుర్తించిన గ్రామాల్లో ఏర్పాటు చేసేందుకు 16 సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు, 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు నాలుగు మంజూరయ్యాని పేర్కొన్నారు. ఇక నుంచి ఏ గ్రామంలోనూ లోవోల్టేజి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలింపు

ఖిల్లాఘనపురం: మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై కనిపించిన అందరిని కొడుతూ పిచ్చిగా వ్యవహరించిన వ్యక్తిని గురువారం హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు మతిస్థిమితం లేని నర్సింహులును వనపర్తి కోర్టులో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి ఉత్తర్వుల మేరకు వైద్య పరీక్షల నిమిత్తం అతడిని ఎర్రగడ్డ ఆస్పత్రికి గురువారం తరలించామని తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు



ఖిల్లాఘనపురం: మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు బస్టాండులో ఖిల్లా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బండారి కృష్ణయ్య, మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దాసర్ల భూమయ్య, రాఘవేందర్‌రెడ్డి, క్యామ బాల్‌రాజు, చిన్న అంజనేయులుగౌడు,మునగపాటి యాదగిరి, బాల్‌రెడ్డి, గోపాల్, పెద్ద అంజనేయులుగౌడు, సింగోటం, సృజన్‌కుమార్, రామకృష్ణగౌడ్, రమేష్, చింతల శేఖర్, ప్రకాష్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. గురువారం ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎంఓ సత్యనారాయణప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలిపారు. కార్యక్రమంలో డీఎం రాజేశ్వర్, శ్రీనివాసరావు, హిమకుమార్, శోభారాణి, ఎల్లయ్య యాదవ్, సుధీర్, రాము, నారాయణ తదితరులున్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

అడ్డాకుల: కోయిలకొండ మండలం వింజమూరులో అంబేడ్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని ఆదర్శ యువజన సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఎస్‌ఐ విజయకుమార్‌ను కేవీపీఎస్ ఆధ్వర్యంలో యువకులు కలిసి వినతిపత్రం అందజేశారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాల్సిన తరుణంలో ఆయన విగ్రహాలను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు.





వనపర్తిలో పూజలు చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



అమరచింతలో పట్టువస్త్రాలను తీసుకొస్తున్న గిడ్డంగుల శాఖ రాష్ట్ర చైర్మన్ సాయిచంద్



ఖిల్లాఘనపురంలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

కల్యాణం.. కమనీయం

కొత్తకోట: మండలంలో సీతారాముల కల్యాణం గురువారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పామాపురం, అమడబాకుల, కనిమెట్ట, రామకిష్టాపురం, పాలెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో స్వామివారికి అభిషేకం, పుష్పాలంకరణ, మహానైవేద్యం సమర్పించి కల్యాణం జరిపించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మిత్ర బృందం ఆధ్వర్యంలో..

మండలం కేంద్రంలోని శ్రీరాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో కొత్తకోటకు చెందిన చిన్ననాటి మిత్రబృందం సత్యం సాగర్, యాదగిరి, సంద భాస్కర్, చంద్రశేఖర్, యుగంధర్‌రెడ్డి, జయసింహారెడ్డి, పాగాకు అనిల్‌కుమార్‌లు సీతారాముల కల్యాణం ఎంతో వైభవంగా జరిపించారు. కల్యాణంలో బీజేపీ పాలమూరు పార్లమెంటు కన్వీనర్ డోకూరు పవన్‌కుమార్‌రెడ్డి, బీసీ రాష్ట్ర పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్, వాస్తు శిల్పి ప్రవీన్‌కుమార్, డాక్టర్ పీజే.బాబు, ఎంపీపీ గుంత మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణంలోని మిట్ట ఆంజనేయస్వామి, వీరంపేట ఆంజనేయస్వామి, రామాలయం, మండలంలోని యాపర్ల, గుమ్మడం, సూగూర్, ఈర్లదిన్నె, అయ్యవారిపల్లి, పంచికలపాడు, రంగాపూర్, కంచిరావుపల్లి ఆలయాల్లో వేద పండితులు సీతారాముల కల్యాణం జరిపించారు.

అమరచింత: స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి పంపిన ముత్యాల తలంబ్రాలను టీడీపీ మండల అధ్యక్షుడు మోదీ మనోహర్‌రాజు దంపతులు ఆలయానికి తీసుకొచ్చారు. స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయిచంద్ సమర్పించారు. ఉత్సవంలో చైర్‌పర్సన్ మంగమ్మ, టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్, వర్కటం జగన్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శిరీష దంపతులు, ప్రముఖ వ్యాపార వేత్త నిలేష్ దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలను జరిపించారు. కార్యక్రమంలో మొగిలి శ్రీధర్‌గౌడ్, రవికుమార్‌యాదవ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, గాడీ లక్ష్మీనారాయణ, బంగారు భాస్కర్, బంగారు ప్రకాశ్, న్యాయవాది మొగిలి గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కనిమెట్ట ఆంజనేయ ఆలయంలో సీతారాములు కల్యాణం జరిపిస్తున్న పూజారులు

చిన్నంబావి: మండలంలోని దగడపల్లి, వెల్టూరులో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు చింతపల్లి జగదీశ్వర్‌రావు రాములోరి కల్యాణోత్సవ వేడుకలను తిలకించారు. పండుగను పురస్కరించుకుని టీపీసీసీ కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు ఎద్దుల గిరక బండ్ల పోటీలను నిర్వహించగా.. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి ప్రారంభించారు.

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, రేమద్దుల, శాగాపూర్, మాందాపూర్, గోప్లాపూర్, దొండాయిపల్లి, కొత్తపేట,దావాజిపల్లి చింతకుంట ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను నిర్వహించారు.

మదనాపురం: దుప్పల్లి, దంతనూరు, తిర్మలాయపల్లి, నర్సింగాపురం, కొత్తపల్లి నిల్వీడి, అజ్జకొల్లు, గోపన్‌పేట తదితర గ్రామాల్లో సీతారారాముల కల్యాణాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లిలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి పాల్గొన్నారు.

గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలంలోని బుద్దారం, మున్ననూరు, గోపాల్‌పేట, కేశంపేట, చెన్నారం గ్రామాల్లోని ఆలయాల్లో గురువారం రాములోరి కల్యాణం కనుల పండువగా జరుపుకొన్నారు. గోపాల్‌పేట కోదండ రామస్వామి ఆలయంలో గోపాల్‌పేట సంస్థానాన్ని పాలించిన రాణి రంగ నాయకమ్మ కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరై కల్యాణోత్సవాన్ని తిలకించారు. కల్యాణాన్ని తిలకించేందుకు మాజీ మంత్రి చిన్నారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనుజ్ఞారెడ్డి హాజరయ్యారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కోదండ రామస్వామి ఆలయాన్ని సందర్శించి రథం పనులను పరిశీలించారు.

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి, దొడగుంటపల్లి, అల్వాల, గట్లఖానాపూర్, మద్దిగట్ల, మోజర్ల గ్రామాల్లో సీతారాముల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరుపుకొన్నారు. వీరాయిపల్లిలో నిర్వహిస్తున్న సీతారాముల కల్యాణోత్సవానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఆయన సతీమణి వాసంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి దంపతులను మండల రైతుబంధు అధ్యక్షుడు రాజాప్రకాష్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.

జంగమాయపల్లిలో ముఖద్వారం ఆవిష్కరణ

మండలంలోని జంగమాయపల్లిలో నూతనంగా నిర్మించిన రెండు ముఖద్వారాలను మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా గ్రామస్తులు ఆవిష్కరించారు. ముఖద్వారా నిర్మాణానికి విరాళం అందజేసిన కొట్కూరి శ్రీనివాస్‌రెడ్డి దంపతులను మంత్రి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్ ఉన్నారు.

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి, తూంకుంట, వల్లభాపురం, సంగినేనిపల్లి ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని నిర్వహించి అన్నదానం చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వల్లభాపురం, గోవర్ధనగిరి గ్రామాల్లోని ఆలయాలను సందర్శించి శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంగినేనిపల్లికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కాటమోని తిరుపతమ్మ కృష్ణయ్యగౌడ్ దంపతులు గోవర్ధనగిరి ఆలయ కమిటీకి రూ.10వేల విరాళం అందజేశారు.

కల్వరాలలో బండలాగుడు పోటీలు

మండలంలోని కల్వరాలలో గ్రామ రైతుకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతిగా గంగాధర్‌రెడ్డి ఎడ్లు గెలుచుకోగా వారికి రూ.10వేలు, కాంతారెడ్డి ఎడ్లు రెండో బహుమతికి 8వేలు, వెంకటేశ్వర్లు మూడో బహుమతిగా రూ.5వేలు, నాల్గో బహుమతి నర్సింహ ఎడ్లకు రూ.3వేల బహుమతి అందజేశారు.

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయస్వామి ఆలయంతో పాటు మానాజీపేట, సల్కెలాపురం, గట్టుకాడిపల్లి, పర్వతాపురం, ఆగారం, అల్లమాయపల్లి తదితర గ్రామాల్లో గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.



చింతకుంటలో..



మదనాపురంలో..



అమరచింతలో..



కొత్తకోటలో..



చింతకుంటలో ..



ఆత్మకూర్‌లో..



దగడపల్లిలో ఎద్దులబండ్ల గిరక పందాలు



వనపర్తిలో..



కల్వరాలలో..



చెన్నారంలో..



జంగమాయపల్లిలో..



రాంనగర్ కాలనీలో..



నాగసానిపల్లిలో..

‘బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటా’

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని బంగారమ్మగడ్డ కాలనీకి చెందిన మహేష్, వంశీ అనే ఇద్దరు యువకులు రెండు నెలల క్రితం కరెంటు లైన్ పనులు చేస్తుండగా షాక్‌కు గురై స్తంభం పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. అప్పుడు కాంట్రాక్టర్ ఆస్పత్రికి నామమాత్రంగా చూపించి ఇంటి దగ్గర తీసుకొచ్చి వదిలేశాడు. గాయాలు తీవ్రంగా కావడంతో మహేష్ ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి గురువారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో గోపాల్‌పేటలోని యువకుల ఇళ్లకు వెళ్లి పరామర్శించడంతో పాటు తక్షణ ఆర్థికసాయంగా రూ. 15 వేల అందించారు. కాంట్రాక్టర్‌కు ఫోన్‌చేసి పరిస్థితి బాగాలేదని, శుక్రవారం వారిని ఆస్పత్రికి తీసుకెళ్లాలని చెప్పి ఒప్పించాడు. వారికి బాగయ్యే వరకు అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు శివన్న, రమేష్, దేవరాజు తదితరులు ఉన్నారు.



మహేష్‌ను పరామర్శిస్తున్న శివసేనారెడ్డి

టోల్‌ప్లాజా ధరల పెంపు సరికాదు

కోయిల్‌కొండ: సామాన్య ప్రజానీకం నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గురువారం అర్ధరాత్రి నుంచి టోల్‌ప్లాజా రేట్లు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవేలపై టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి భారం మోపుతుందని అన్నారు. ఇప్పటికే గ్యాస్ సిలిండర్, కరెంట్ బిల్లులు, నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యుడు కొనలేని స్థితికి తీసుకురావచ్చన్నారు.

బరువు ఎత్తే పోటీల్లో యువకుల ప్రతిభ

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని కుమ్మరిగేరి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన బరువు ఎత్తే పోటీల్లో ఖిల్లాఘనపురం గ్రామానికి చెందిన కొరిగెల అంజనేయులు ప్రథమ స్థానంలో నిలిచాడు. శ్రీరామనవమి సందర్భంగా పోటీలను నిర్వహించగా గ్రామానికి చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. సుమారు 40 కిలోల బరువు ఉన్న ఇనుప రింగులను కొరిగెల అంజనేయులు 58 సార్లు ఎత్తి ప్రథమ స్థానంలో నిలవగా గోనెల శివకృష్ణ 47 సార్లు ఎత్తి ద్వితీయ స్థానం, గోనెల హరికృష్ణ 38 సార్లు ఎత్తి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రథమ బహుమతిగా 6 తులాల వెండి పతకం, ద్వితీయ బహుమతి గా 4.5 తులాల వెండి పతకం, తృతీయ బహుమతిగా 3 తులాల వెండి పతకాన్ని పెద్దలు అందజేశారు. కార్యక్రమంలో కృష్ణయ్యగౌడ్, విక్రం, రాజు, అరవింద్, పవన్, కేశవ్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



ఇనుప చక్రాలను ఎత్తుతున్న యువకుడు

గౌ్రెల దవాఖాన స్థలం కాపాడాలి

అమరచింత: పట్టణంలో ఎన్నో ఏళ్ల కింద గొర్రెల పెంపకందారుల జీవాల కోసం అప్పట్లో ఏర్పాటు చేసిన దవాఖాన స్థలం తమకే కావాలంటూ యాదవ సంఘం నాయకులు గురువారం శిథిల భవనం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ ఏళ్లుగా తమ ఆధీనంలో ఉందని భావించిన స్థలాన్ని ప్రస్తుతం తమ సంఘానికి కాదని ఇతరులు కబ్జాచేసే ఆలోచనలో ఉన్నారని ఆరోపించారు. మున్సిపాలిటీ కేంద్రంలో గొర్రెల ఆరోగ్యం కోసం ప్రత్యేక దవాఖానను ఏర్పాటు చేయాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్న స్థలాన్ని ఇతర అవసరాలకు, ఇతరులు ప్రయోజనాలకు ఇవ్వడానికి సిద్ధం కావడం తగదన్నారు. తమకు అప్పట్లో కేటాయించిన స్థలంలో అధునాతన గొర్రెల చికిత్స ఆస్పత్రిని నిర్మించాలని కోరారు. ఈవ్యవహారంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముదిరాజ్ రమేష్, పట్టణ అధ్యక్షుడు అక్కల నరసింహులుగౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో సమస్యను విన్నవించి యాదవ సంఘం నాయకులకు, ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మేస్త్రీ రాములు, తిరుమలేష్, విష్ణువర్ధన్ యాదవ్, నాగరాజ్, గోపాల్ యాదవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేష్

ఆలయాలకు విరాళం

అడ్డాకుల: మండలంలోని కందూర్‌కు చెందిన పుప్పాల వెంకట్రాములుగౌడ్ కుమారుడు, ప్రవాస భారతీయుడు పుప్పాల మల్లికార్జున్‌గౌడ్ ఆలయాల అభివృద్ధికి రూ.2లక్షల విరాళం అందజేశారు. రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గర్భాలయ ముఖ ద్వారం ఇత్తడి తొడుగు చేయించడానికి గురువారం ఆలయం వద్ద చైర్మన్ రమేష్‌గౌడ్‌కు రూ.లక్ష చెక్కును అందజేశారు. అదే విధంగా గ్రామంలో బంగారమ్మ ఆలయానికి మరో రూ.లక్ష చెక్కును అందజేశారు. కందూర్ గ్రామానికి చెందిన మరో దాత, మైహోం సివిల్ ఇంజినీర్ లక్ష్మీనారాయణగౌడ్ బంగారమ్మ ఆలయానికి రూ.50వేల నగదును విరాళంగా అందజేశారు. దాతలను ఆలయాల నిర్వాహకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్, ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఓ రామేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

